






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 20 అక్టోబర్ 2025

















## ఏఐసిసి పరిశీలకున్ని కలిసిన తుమ్మల



సూర్య ప్రతినిధి

ఖమ్మం

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐ సిసి అబ్జర్వర్ మహే ంద్రన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల ఆది వారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేంద్రన్ ని కలిసి శాలువాతో సత్కరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






# అంతర్జాతీయ ప్రమాణాలతో..

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-బోనకల్‌లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన**

**-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం పరిశీలించారు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్య మంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించారు. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలియ తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలించారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని అన్నారు.





తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

సూర్య www.suryaa.com

సోమవారం 20 అక్టోబర్ 2025

# పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గం మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి...

**-రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**-ఇందిరా మహిళా డైయిరీనా చిరకాల వాంఛ**

**-పథకం అమలుతో పదేళ్ల నా కల నెరవేరింది**

**-పాల ఉత్పత్తులతో సంవత్సరానికి 1000 కోట్లు మధిర నియోజకవర్గం మహిళలు సంపాదించేలా చర్యలు**

**-త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా మహిళ డైయిరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం**





**ఖమ్మం, సూర్య బ్యూరో అక్టోబర్ -19**

పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గ ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని బోనకల్ లోని శ్రీ షిరిడీ సాయి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా మహిళా డైయిరీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదెలు కొని వ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదెలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు, దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలను యూనిట్ గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పత్తులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను అమూల్, విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదెలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు.





కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ ఒక ఆశయం తో మధిర నియోజకవర్గంలో చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీ విజయవంతానికి దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. పశు సంవర్ధక, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలు కలిసికట్టుగా ప్రాజెక్టును విజయవంతం చేయాలన్నారు. గేదెల కొనుగోలు, పశుగ్రాసం, సంరక్షణ అన్నిటికీ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గేదెలు లబ్ధిదారుల సమక్షంలో, లబ్ధిదారు ఆమోదంతో ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఇన్సూరెన్స్, ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడ ఎక్కువ రేట్ వస్తే, అక్కడే పాలు అమ్ముకోవాలన్నారు. బిఎ%శీ%సివి ల ఏర్పాటుకు 2.20 కోట్లు మంజూరుచేసినట్లు, బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్లు అన్ని మండలాల్లో ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.గేదెలు మావి, వీటి బాధ్యత మాది అని లబ్ధిదారు భావించాలన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలకు యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరా మహిళా డెయిరీ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలన్నారు. మొదటి బ్యాచ్ క్రింద 238 ఎస్సి లబ్ధిదారులకు గేదెలు విజయవంతంగా కొనుగోలు చేసి, పాల ఉత్పత్తి తో ఆర్థికంగా బలపడుతున్నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ చందర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లుసాధించే వరకు ఉద్యమం

**-బంద్ ను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు**

**-బీసీ సంఘాల నాయకుల సమావేశంలో సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం ఆగదని బిఆర్ ఎస్ ,బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ స్పష్టం చేశారు. ఈమేరకు ఖమ్మం లో ఆదివారం జరిగిన బీసీ కులాల సమావేశంలో ఆయన మాట్లాడారు.



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలు బిల్లు పై హైకోర్టు స్టే విధించడవల్ల నే నిరసనగా బంద్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు బంద్ లో పాల్గొనడం వల్ల వారి బాధ్యత మరింత గాపెరిగిందన్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 9వషెడ్యూల్ లో బిల్లు చేర్చడానికి ఉద్యమించాలని,బిజెపి పార్టీ పార్లమెంటు లో ఆబిల్లు ఆమోదం పొందేందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి, కాంగ్రెస్ పార్టీలు భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. బంద్ విజయవంతానికి కృషి చేసిన రాష్ట్రకార్పొరేషన్ చైర్మన్ లు నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వర రావు,సిపిఐ( ఎం ) నాయకులు పోతినేని సుదర్శన్,నున్నా నాగేశ్వర్రావు,సిపిఐ నాయకులు భాగం హేమంత రావు, దండి సురేష్,సిపిఐ(ఎం ఎల్ మాస్ లైన్) సిపిఐ(ఎం ఎల్ ప్రజాపందా), సీపీఐ ( ఎం ఎల్ న్యూడెమోక్రసీ) నాయకులు పోటు రంగారావు,ఆవుల అశోక్, గాగినేపల్లి వెంకటేశ్వర్లు,టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్ చంద్ర,కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఎం.ఎస్. పి, నాయకులు తూ రుగంటిఅంజయ్య, బి.ఎస్. పి నాయకులు చెరుకుపల్లి నాగేశ్వరరావు,ఎం.ఆర్. పీ ఎస్,ఎస్సి, ఎస్టీ , ఉపాధ్యాయ,విద్యార్థి, ఉద్యోగ సంఘాలకు,కిరాణం అండ్ జాగిరీ,పెట్రోల్ బంకుల యాజమాన్యాలకు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్ లోనూ రిజర్వేషన్ ల సాధనకోసం జరిగే ఆందోళనలకు కూడా ఇదే తరహా మద్దతు అందించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు కురాకుల నాగభూషణం,బ ొమ్మా రాజేశ్వర రావు,కత్తి నెహ్రూ ,మేకల సుగుణా రావు, పెరుగు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు...

# డాక్టర్ లిఖితకు చిరు సన్మానం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మహబూబాబాద్ జిల్లా సిరోల్ మండలం కాంపల్లి గ్రామ గ్రామీణ వైద్యుడు మేకల శంకర్ కూతురు చిరంజీవి లిఖిత %వీడీదీ% లో సీట్ సాధించిన సందర్భంగా ఈరోజు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం కార్యాలయం లో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు శ్రీ పిట్టల నాగేశ్వరావు ఆధ్వర్యంలో చిన్నారి లిఖిత కు సన్మానం చేయడం జరిగింది. నాగేశ్వరావు మాట్లాడుతూ సాధారణ కుటుంబం లో జన్మించి కష్టపడి చదువుకొని %వీడీదీ% సీట్ సాధించినందుకు గర్వంగా ఉందని లిఖిత మున్ముందు మరెంతో గొప్ప చదువులు చదువుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎగ్జిక్యూటివ్ గోల్కొండ వీరన్న ఉపాధ్యక్షులు సుదర్శన్ కురవి మండల అధ్యక్షులు పొన్నెబోయిన సురేందర్ కొత్తూరు యాకుబ్ నల్లెల్ల శ్రీని వాస్ వెంకటేశ్వర్లు, మల్లేష్, ప్రశాంతి మధు ప్రదీప్ పాల్గొన్నారు....



# సరిహద్దు చెక్ పోస్ట్‌లో ఏసీబీ సోదాలు

**- లెక్కలలో తేలని నగదు స్వాధీనం**
**- అర్ధరాత్రి నుండి ఉదయం 9 గంటల వరకు కొనసాగిన తనిఖీ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సరిహద్దు రవాణా కార్యాలయం పై ఇది నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు.

పెనుబల్లి మండలంలో ఆంధ్ర సరిహద్దున గల తెలంగాణలోని ముత్తగూడెం గ్రామం వద్ద నిర్వహణలో ఉన్న రవాణా శాఖ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారుజామున 1 గంటల నుంచి 9 గంటల వరకు ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం వాహనాల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాయని ఆరోపణలు రావడంతో దాడులు నిర్వహించిన్నట్లు సమాచారం. అకస్మిక తనిఖీలు లెక్కల్లో తేలని రూ. 6600 నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్ వద్ద వాహనాల డ్రైవర్లు వాహనాలను ఆపి సిబ్బందికి డబ్బులు ఇస్తున్నట్లు ఏసిబి అధికారులు గుర్తించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ని, సిబ్బందిని ఏసీబీ అధికారులు కొన్ని గంటలపాటు విచారించారు. ఇదిలా ఉండగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లోని రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెక్ పోస్ట్ లను తొలగిస్తున్నట్టు సుమారు ఐదు ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారికంగా ప్రకటి ంచింది. ఆన్లైన్ ద్వారానే వాహనాలకు సంబంధించిన నగదు లావాదేవీలను నిర్వహిం చేందుకు అవినీతికి తావు లేకుండా ఆన్లైన్ చెల్లింపులు జరిపేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కానీ ప్రభుత్వ ప్రకటన అమలు కాకుండా రవాణా శాఖ ఆధ్వర్యంలో సరిహద్దుల్లోని చెక్ పోస్ట్ నిర్వహణ కొనసాగుతూనే ఉందన్న పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. కానీ చెక్ పోస్ట్ అధికారులు మాత్రం ఆన్లైన్లో నగదు





చెల్లింపుల కార్యక్రమం కొనసాగేందుకు సమయం పడుతుందని లారీ యజమానులు అనేక సందర్భంలో చెక్ పోస్ట్ అధికారులను ప్రశ్నించగా ఆ విధంగా సమాధానాలు చెబుతున్నారని వాహనదారులు తెలుపుతున్నారు. ఒక్కసారిగా ఏసీబీ అధికారులు ఆదివారం రవాణా శాఖ చెక్ పోస్ట్ పై అకస్మికదాడులు నిర్వహించడంతో మండలంలో చర్చనీయాంశం అయ్యింది. ఏసీబీ అధికారులు కార్యాలయంలోని అన్ని రికార్డులను కంప్యూటర్లలోని డేటాను నిశితంగా పరిశీలించి పలు రికార్డులను డేటాను స్వాధీనం పరుచుకున్నట్టు సమాచారం. ఈ విషయంపై ఏసీబీ అధికారులను రవాణా శాఖ అధికారులను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా సమాధానం చెప్పేందుకు నిరాకరించారు.





# రైతు గోస వినే నాధుడే లేడా?

**-అధికారులారా ...మీరైనా స్పందించండి!**
**-అక్రమ పద్ధతిలో భూమికి పట్టా మంజూరు చేశారని రైతు ఆవేదన**
**-ఆర్.టి.ఐ కు సైతం సమాధానం ఇవ్వని మండల అధికారులు**
**-సమస్యను పరిష్కరించాలంటూ ఆర్.టి.ఐ కమిషనర్‌కి ఫిర్యాదు చేసిన రైతు**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:-**

తన సమస్యను పరిష్కరించాలంటూ గత కొన్ని ఏండ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న,సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగిన కనీసం అధికారులు స్పందించట్లేదంటూ సమాచార హక్కు చట్ట కమిషనర్ పి.వీ.శ్రీనివాసరావుకు ఓ రైతు ఫిర్యాదు చేసిన ఘటన జిల్లా కేంద్రం ఖమ్మంలో ఆదివారం చోటు చేసుకుంది.రైతు తెలిపిన వివరాల ప్రకారం బోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన వంగల కొండలు అనే తనకు ముష్టికుంట్ల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 279 లో 85 సెంట్ల వ్యవసాయ భూమి తనకు వారసత్వంగా లభించిందని అన్నారు.గత కొంతకాలం క్రితం తమ కుటుంబ సభ్యులు, మండల రెవెన్యూ కార్యాలయంలోని కొంతమంది అధికారులతో ఆర్థిక బంధం ఏర్పాటు చేసుకొని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించడమే కాకుండా,నిరక్షరాస్యులు అయిన వారి నకిలీ సంతకాలు కూడా సృష్టించి తన భూమిని కాజేశారని తెలియజేశారు. తన భూమికి సంబంధించి మంజూరైన పాస్ పుస్తకానికి సంబంధించిన వివరాలను




భూభారతిలో అన్వేషించగా ఆ ఖాతా నెంబర్ పై ఎటువంటి పాసుబుక్ మంజూరైనట్లు గా చూపించలేదని ఆయన అన్నారు.ఈ విషయాన్ని గమనించిన తను మండల రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన స్పందించకపోవడంతో ఆగస్టు 21వ తేదీన తన భూమి వేరే వారి పేరు మీద పట్టా మంజూరు చేయటానికి సంబంధించిన ఆధారాలను ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగిన నేటి వరకు మండల అధికారులు సమాచారం ఇవ్వలేదని ఆయన అన్నారు. దీంతో ఆదివారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడానికి వచ్చిన కమిషనర్ శ్రీనివాస్ రావు కి ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు. కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తన భూమికి సంబంధించి నకిలీ పత్రాలను సృష్టించి తన భూమిని కాజేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కమ్మ రంగారావుకు నివాళులు:

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం మామిళ్లగూడెంకు సంబంధించిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కమ్మ రంగారావు దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, సిపిఎం రాష్ట్ర నాయకురాలు కె హిమబిందు, జానీబేగం, జి శ్రీదేవి, కె మల్లిక మరియు వారి కూతురు జె స్వర్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# సీతరామ ప్రాజెక్ట్ నీళ్లు రాథోని చెరువుకి మళ్ళించాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి గ్రామంలోని రాథోని చెరువుకు సీతా రామ కాలువ నీళ్లు ఇవ్వాలని రాథోని చెరువు ద్వారా సుమారుగా పెనుబల్లి మండలం లోని 3000 ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలు సాగులోకి వస్తుందని ఈ రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ కు గ్రామ రైతులు కోరారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో సమస్యను పేర్కొంటూ వినతి పత్రం అందజేశారు. సీతారామ కాలువ మ్యాప్ అలలైన్మెంట్ చేసి సీతారామ కాలువను నేరుగా రాథోని చెరువుకు మళ్లించాలని సంబంధిత అధికారులకు డాక్టర్ మట్ట దయానంద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెనుబల్లి గ్రామ రైతులు ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయనంద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, బొర్రా వెంకటేశ్వర్లు, కాటిని చెన్నకేసవ, మల్లెల శ్రీను, మల్లెల రాజా, చిల్లపల్లి శ్రీను, మల్లెల చెన్నకేసవ పెనుబల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత అనేది సకల ఆరోగ్య ప్రదాయిని........

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఈత సంగం ఆధ్వ ర్యంలో ఆదివారం తెల్దారుపల్లి నుండి దానవాయిగూడెం వరకు భారీ ఈత ర్యాలీ నిర్వహించడం జరిగింది. 12కిలోమీటర్లు దూరం జరిగిన ఈత ర్యాలీ లో 3సంవత్సరాల చిన్నారుల నుండి 70సంవత్సరాల వయసు గల వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రతి రోజు ఈత కొట్టడం వల్ల మంచి శరీర సౌష్టవం తో పాటు అనారోగ్య సమస్య లకు దూరంగా ఉండొచ్చు అని ఈత మిత్రులు తెలిపారు . ముఖ్యంగా యువత ను ఈత వైపు మళ్లించేందుకు ప్రతి సంవత్సరం ఈత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఆదివారం తెల్దారుపల్లి నుండి ప్రారంభమై గొల్లగూడెం, ముత్తగూడెం, పల్లెగూడెం మీదుగా దానవాయిగూడెం వరకు 12కిలోమీటర్లు ఈత కొడుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు.ఈత సంఘ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని అన్నారు . 200మంది ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ ఈత కార్యక్రమం లో లెఫ్ట్ కానల్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వరావు, సంఘం సభ్యులు గోపాలపురం వెంకటాచారి, బండి వెంకటేశ్వరావు, మండేపూడి వెంకటేశ్వరావు,అనుమోలు రామిరెడ్డి, కొమ్ము విజయ్ చందర్,బోజెడ్ల ప్రభాకర్ రావు,టేకుమట్ల హుస్సేన్, ప్రింట్ ప్రసాద్, సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.





అంధకారాన్ని తొలగించి వెలుగులు నింపే ఈ దీపావళి మీ ఇంట్లో శాంతి, సంపద, సంతోషాలు నింపాలని కోరుకుంటూ .. ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు - మీ పువ్వాడ అజయ్ కుమార్



# ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది

**వైరా సూర్య ఆర్ సి ః**




ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని ప్రముఖ ప్రజా వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడవ ఆదివారం నిర్వహించే బోడేపూడి వైద్య శిబిరాన్ని 124వ నెల విజయవంతంగా నిర్వహించారు. గత 10 సంవత్సరాల క్రితం నుంచి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. నెల రోజులకు సరిపడా మందులను కేవలం100 రూపాయలకే అందిస్తున్నారు. వైద్య శిబిరం పై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు సంవత్సరాల తరబడి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో డాక్టర్లు, వాలంటీర్ల కృషి అభినందనీయం. ఆదివారం ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, గుర్రం రమణారెడ్డి బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వలన ప్రజలకు ఉచితంగా వైద్యం లభించడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ వైద్య రంగాన్ని, ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నేడు దేశంలో లక్షలాదిమంది పేద ప్రజలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ వైద్య రంగానికి అధికంగా నిధులు కేటాయించాలని కోరారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, ఆధునిక ఆహార అలవాట్లు, నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆదునిక కార్పొరేట్ కాలంలో మనిషి జీవన ప్రమాణ కాలం తగ్గుతుందని అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం చేయాలని, సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహనరావు, మోదుగు నాగరాణి, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, మందడపు నాగేశ్వరావు, పూనాటి సూరయ్య, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ఆవిష్కరించిన తుమ్మల యుగంధర్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఐన శ్రీనిధి ఎంక్లేవ్ వారి నూతన వెంచర్ నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారి తనయులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు ఆవిష్కరించి శ్రీనిధి సంస్థ వారు అనేక ప్రాంతాల్లో వేసిన వెంచర్లకు మంచి స్పందన లభించిందని అలాగే కస్టమర్లకు మంచి ఆదాయం వచ్చే విషయంలో శ్రీనిధి వారి ఆలోచించించి ఏ ఏ ప్రాంతంలో అభివృద్ధి కి అవకాశం ఉందో అక్కడ వెంచర్లు వేసి కస్టమర్లకు మంచి లాభాలు తెచ్చే విధంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకుంటారని ఇలాంటి వెంచర్లు ఖమ్మం మొత్తం విస్తరించి రియల్ ఎస్టేట్ లోనే ఖమ్మం జిల్లా మొదటి స్థానం లో ఉండాలని ఆకాక్షించారు. సంస్థ వారు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఏడుకొండలు శ్రీనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వున్నం జగన్ సంక్రాంతి నాగేశ్వర రావు అక్కినేని పూర్ణ 15 వ డివిజన్ కార్పొరేటర్ రావూరి సైదాబాబు తాళ్లూరి గిరి పాల్గొన్నారు

# రైతు పంటలకు మద్దతు ధర కల్పించాలి

**-రైతు పంటలకు మద్దతు ధర కల్పించాలి**

**-వర్షాలకు దెబ్బతిన పంటలను నష్టం పరిహారం చెల్లించాలి - సిపిఎం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 19)ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని రైతు చేతికి పంట వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షించుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను జరిపించి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోలు ప్రారంభించాలన్నారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోయాయని వాటిని అంచనా వేసిన ప్రభుత్వం పరిహారం ఇవ్వటంలో జాప్యం చేస్తుందన్నారు. పంట నష్టపోయినరైతులను ఆదుకోవాలని కోరారు. యాసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు ఇంతవరకు బోనస్ రైతు ఖాతాలలో జమ చేయలేదన్నారు. వచ్చే రభీకి సంబంధించి వెంటనే రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య పాల్గొన్నారు.

# దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

# ఆదివాసీ బిడ్డ ఉన్నతచదువుకు ఆర్థిక సాయం

**-ఆదివాసీ సంఘాలచే రూ.113616 ఆదివాసి బిడ్డకు అందజేత..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 19)ఆదివాసీ బిడ్డ ఉన్నత చదువులకు ఆదివాసీ దాతలు, గోండ్వానా పౌండేషన్, ఆదివాసీ విద్యాసహా యకేంద్రం, ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ లు ఆదివారం ఆర్థిక సాయం అందించాయి. ఇల్లందు మండలం ఒడ్డుగూడెంకు చెందిన చీమల సైదులు(సాగర్) కుమార్తె చీమల దేవకినందన్ ఐఐటీ గుజరాత్‌లో సీటు సాధించింది. ఫీజులకు ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న ఆదివాసీ సంఘాలు ముందుకు వచ్చి ఆదివాసీ దాతలు, గోండ్వానా పౌండేషన్, ఆదివాసీ విద్యాసహాయకేంద్రం ద్వారా సేకరించిన రూ. 1,01,116/- ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్‌శాఖ) ద్వారా రూ. 12,500/- మొత్తం 1,13,616/- లను యువతి చీమల దేవకినందన్ కు అందజేశారు. చదువులలో ప్రతిభ చూపుతున్న ఆమెను ఆదివాసీ నాయ కులు సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, అడ్మిషన్ పొందిన వెంటనే ఫీజులు చెల్లించే విధంగా ఐటీడీఏ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసంధర్భంగా దాతలకు గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు కఅతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నేతలు ముక్తిరాజు, కోడం వెంకటేశ్వర్లు, పొదేం రామ్మూర్తి లు భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి మోకాళ్ళ సతీష్ కుమార్, సింగరేణి మండల అధ్యక్షులు పులసం భద్రం, నాయకులు జబ్బా రామమూర్తి, ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు పూనెం సారయ్య, ఎట్టి పూర్ణచందర్‌రావు, గ్రామ పెద్దలు ఈసం ఈరన్న, కుంజ రామనాథం,బొర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే దీపావళి పండుగ

**వైరా సూర్య ఆర్సి ః-**

దీపావళి విశిష్టత చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రీతీకగా ప్రజలందరూ అత్యంత ఘనంగా జరుపుకునే అతి పెద్ద పండుగలో దీపావళి ఒకటి ఇది కేవలం ఒక రోజు పండుగ కాదు ఐదు రోజులు పాటు ప్రత్యేక సంప్రదాయాలు సంస్కృత ఆచారాలతో కూడిన గొప్ప వేడుక ఈ ఏడాది దీపావళి ప్రధాన పూజ లక్ష్మీ పూజ ఈ రోజున సాయంత్రం వేళ లక్ష్మీదేవి గణేష్ ను వత్తిసిద్ధరుతో పూజిస్తారు ఈరోజు మధ్యాహ్నం 2.40 నిమిషాలకు అమావాస్య తిథి ప్రారంభమై 21 సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుంది. సూర్యస్తమయానికి అమావాస్య ఘడియలు 20వ తేదీ ఉండటం వలన ఆరోజు దీపాలు జరుపుకుంటారు ఇదే రోజున లక్ష్మీ పూజను ఈ రాత్రి 7 గంటల నుండి 8 గంటల మధ్య జరుపుకుంటారు దీపావళి మొత్తం ఐదు రోజులు పాటు జరుపుకుంటారు ఈ ఐదు రోజులు వేడుకలు23 వరకు జరుగుతాయి ఇక పూజా విధానానికి వస్తే ఈరోజు లక్ష్మీదేవితో పాటు ఆరోగ్య ప్రదాత ధన్వంతరిని కూడా పూజిస్తారు క్షీరసాగర మదన సమయంలో లక్ష్మీదేవి అమృతం కాండంతో ధన్వంతరి ఈరోజు ఉద్భవించినట్లు పురాణాలు చెబుతున్నాయి ఆరోజు కొత్త వస్తువులు ముఖ్యంగా బంగారం వెండి లేదా పాత్రలు కొనుగోలు చేయడం చాలా శుభప్రదంగా ఉంటుందని ఆచారంగా భావిస్తారు ఇది కీర్తిని అదృష్టాన్ని సూచిస్తుంది నరక చతుర్దశి రోజు శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురుడుని సంహరించిన రోజుకు ప్రతీకగా దీనిని జరుపుకుంటారు నరకుడి పీడ విరగడైనందుకు ప్రజలు సంతోషంగా సంబరాలు చేసుకుంటారు ఇక ఈరోజు సూర్యోదయానికి ముందే నువ్వుల నూనెతో తలంటు స్ధానం చేయడం ఆచారం నువ్వుల నూనెలో నదీ జలాలలో లక్ష్మీదేవి కొలువై ఉంటుందని విశ్వసిస్తారు ఈరోజు నుంచి కాలువల వద్ద దీపాలు వెలిగించడం టపాసులు కాల్చడం ప్రారంభిస్తారు మూడో రోజు దీపావళి నాడు రావణుడి సంహరించిన అనంతరం శ్రీరాముడు సీతా సమేతంగా 14 సంవత్సరాల అరణ్యవాసం అయోధ్యకు తిరిగి వస్తారు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా అయోధ్య ప్రజలు దీపాలు వెలిగించి వారికి స్వాగతం పలికారు ఇక ఆ రోజు సాయంత్రం వేళ లక్ష్మీదేవి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు సంపద ఆరోగ్యం ఆనందం



కోసం ప్రార్ధనలు చేస్తారు మట్టి ప్రమిదలు నువ్వుల నూనె లేదా ఆవు నేతితో దీపాలు వెలిగించడం శుభకరం నాలుగో రోజు బలిపాడ్యం లేదే గోవర్ధన పూజ అంటే 22న జరుపుకుంటారు ఆనాడు ప్రజలను రక్షించడానికి శ్రీకృష్ణుడు గోవర్ధనగిరి పర్వతాన్ని ఎత్తిన రోజుగా దీన్ని పరిగణిస్తారు ఆరోజు ఆవులకు ప్రత్యేక పూజ నిర్వహిస్తారు దీపావళి మర్నాడు వామను రూపంలో విష్ణుమూర్తి పాతాళానికి అణిచివేసిన బలి చక్రవర్తిని భూమిపైకి తిరిగి వస్తాడని నమ్ముతారు ఇక ఐదో రోజున భగని హస్త భోజన నిర్వహిస్తారు అక్టోబర్ 23 దీన్ని జరుపుకుంటారు ఇక ఆనాడు ఇది సోదరీ సోదరీమణుల మధ్య బంధానికి ప్రతీక యముడు తన సోదరి యముని ఇంటికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించును కూడా ఇదే కాబట్టి ఇదే రోజు సోదరీమణులు తమ సోదరులు నుదుటిపై తిలకం దిద్ది వారి శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు సోదరులు సోదర చేత భోజనం తింటే మృత్యు భయాలు తొలగిపోతాయని నమ్మకం ఈరోజుతో దీపావళి వేడుకలు పూర్తవుతాయి దీపావళి సందర్భంగా దీపాలు వెలిగించి ఇళ్లను శుభ్రం చేయడం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహం వస్తుందని వచ్చే ఏడాదంతా సుఖశాంతులతో సంతోషాలతో ఉంటారని ప్రజలు విశ్వసిస్తారు నువ్వుల నూనెతో తలంటుకుని స్నానం చేయాలి. ఇంటి గుమ్మంని మామిడి ఆకులతో పూలమాలలతో అలంకరించి సాయంత్రం రంగవల్లిక ముగ్గులు తీర్చిదిద్దుతారు దీపావళి రోజున వెలిగించి దీపాలకు మట్టి ప్రమిదలు లక్ష్మీదేవికి ఇష్టమైన నువ్వు నూనె లేదా ఆవు నెయ్యి వాడటం ఉత్తమం ఇక టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు పిల్లలు జాగ్రత్తలు వహించాలి అలాగే పెద్ద శబ్దాలు చేసే టపాయికులు కాల్చడం వల్ల పరిసరాలోని పసిపిల్లలు వృద్ధులు పక్షులు పెంపుడు జంతువులు భయపడతాయి మన ఆనందం కోసం మరో ప్రాణిని హింసించకుండా రంగురంగుల కాంతులతో వెలుగులు విరజిమే శబ్దరహిత పర్యావరణహితమైన టపాసులు కాల్చుకోవడానికి మంచిది

# ప్రతీ ఒక్కరూ సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలి

**-సమాచారం పొందడం ప్రతీ ఒక్కరి హక్కు**

**-సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు లో కమిషనర్ పి.వి.శ్రీనివాస్**

**-సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీ వీ శ్రీనివాసరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ( టీఎంహెచ్డీ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ సెంటర్లో ఉన్న , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2005లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడి చేతిలోని వజ్రాయుధం అని , ప్రతీ పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహనతో ఉపయోగించుకోవాలని కోరారు , సమాచార హక్కు చట్టం పై అన్ని శాఖలలో అవగాహన కల్పిస్తూ , భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన పౌరుల హక్కులను ఉపయోగించుకోవాలని కోరారు . అదేవిధంగా సమాచారం కోసం , సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి పౌరుడికి , పౌర సమాచార అధికారి నిర్ణీత గడువులోగ , సమాచారాన్ని అందజేయాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పియస్ రాష్ట్ర నాయకులు బానోత్ భధ్రు నాయక్ , బీసి జెఏసీ జిల్లా నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ , మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్ళురూ విజయ్ కుమార్ , మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ నాయకులు లింగాల రవికుమార్ , దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ ,





బహుజన ఉద్యమకారుడు గర్జన , ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల తెలంగాణ మాదిగ హక్కుల దండోర రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ నాయకులు సమాచార హక్కు చట్ట సమన్వయ కర్తలు హాజరయ్యారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాచారం తెలుసుకోవడం బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రి నాయక్ , బీసీ జేఏసీ నాయకులు పెరుగు వెంకటరమణా యాదవ్ , మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపకులు పెళ్లూరు విజయకుమార్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ , డిఎంహెచ్డీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేళ్లచెరువు కృష్ణ బాబు , టిఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు , బహుజన ఉద్యమకారుడు గర్జన ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మాదిగ సామాజిక ఉద్యమకారుడు కిన్నెర ప్రవీణ్ టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న టీఎంహెచ్డీ జిల్లా అధ్యక్షులు దుప్పిల్లి శ్రీను టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు కనక పూడి వీరస్వామి మధిర నియోజకవర్గ బాధ్యులు బొడ్డు వెంకయ్య బాబు పాలేరు నియోజకవర్గ బాధ్యులు కొర్ని వెంకటనారాయణ ఇల్లందు నియోజకవర్గ బాధ్యులు మునగలేటి వీరస్వామి సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఆదూరి బాలకృష్ణ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి , దుప్పటి బాబురావు హెచ్డి జిల్లా నాయకులు మంద కుమార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ తంబర్ల వెంకట కర్ణ అంబేద్కర్ నాగరాజు కిన్నెర శ్రీను మెట్టు నవీన్ కుమార్ వెంకన్న కనక రత్నం ప్రభాకర్ రైటర్ సింగర్ ఫక్రుద్దీన్ సింగర్ కొమ్మురమ్మ సింగర్ పెద్దపాక విజయ్ రవి తదితరులు పాల్గొన్నారు .

# మండల స్థాయి క్రీడల పోటీలో వాణి విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

**- ప్రథమ,ద్వితీయ బహుమతులు కైవసం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి మండలం బి. గంగారం పాఠశాల నందు ఎస్ జి ఎఫ్ వారి ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి క్రీడలలో వాణి విద్యాలయం (గురుకులం ) విద్యార్థిని విద్యార్థులు కబాడీ సీనియర్ మరియు జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం, కో కో జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం, సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానం మరియు రన్నింగ్ లో ప్రథమ , ద్వితీయ స్థానం పొందినారు. విజేతలు గా నిలిచిన విద్యార్థులకు పాఠశాల కరెస్పాండంట్ వి. భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# నూతన అంబులెన్స్ సర్వీస్ ను ప్రారంభించిన:- వైరా ఎస్సై రామారావు

**వైరా సూర్య ఆర్సిః**



వైరా పట్టణంలో సహాయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ను వైరా ఎస్సై పుష్పాల రామారావు గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యొక్క ముఖ్య ఉద్దేశ్యము వైరా మండల ప్రజలకు అత్యవసరం అంబులెన్స్ సౌకర్యం సహాయ హస్తం ఫౌండేషన్ ద్వారా ఫ్రీ సర్వీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది . ఈ కార్యక్రమంలో జ్వాలా పుల్లారావు ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాంపెల్లి అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీను, సెక్రెటరీ మాజీ సర్పంచ్ ఇలారపు వాసు, కోశాధికారి వేల్పుల కృష్ణయ్య, కార్య నిర్వాహన అధికారులు ఇండ్ల సురేష్ ,కాంపల్లి రాజేష్, ఇలారపు సంగమేశ్వర రావు మరియు చంగల నాగరాజు, ఎండ్రాతి ఉపేందర్ , మిద్దె నరేందర్ కొండ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు దీపావళి పండుగ,సదర్ ఉత్సవాల శుభాకాంక్షలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



దీపావళి (దీపాల పండుగ),సదర్ ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై విజయం సాధించిన మంచికి ప్రతీక ఈ దీపాల పండుగ,వెలుగుల వేడుక అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇది నరకాసురుడిని వధించిన మంచి రోజు అని, భక్తిశ్రద్ధలతో ధనలక్ష్మికి ప్రత్యేక పూజలు చేసే,సర్వజన హితాన్ని కోరుతూ నోముకునే శుభ దినమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ పర్వదినం సందర్భంగా యాదవ సమాజం సదర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ పర్వదినాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలతో తులతూగాలని,వెలుగులు ప్రసరించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరుకు కొంగొత్త సబ్ కలెక్టరేట్

-కల్లూరులో ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం
-రాష్ట్రంలోనే తొలి ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణానికి మంత్రి ఆలోచన
-మంత్రి"తుమ్మల"ఆలోచనకు కొత్త రూపు
-10ఎకరాలు రూ. 49 కోట్లతో ప్రతిపాదనలు
-మంత్రి తుమ్మలకు ప్రతిపాదన అందించిన సబ్ కలెక్టర్
-క్యాంప్ ఆఫీస్-కమ్-రెసిడెన్స్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు
-ప్రజలకు మెరుగైన పరిపాలన లక్ష్యంగా అడుగులు
-పరిపాలన చేరువ చేయాలనే సంకల్పంతో మంత్రి కృషి
-సీఎం రేవంత్ తో భేటీకానున్న మంత్రి తుమ్మల
-సత్తుపల్లి,కల్లూరు,వేంసూరు,పెనుబల్లి,తల్లాడ చెరువులకు పూర్వ వైభవం, -ప్రభుత్వ ఎన్ఎస్పి, భూములను కబ్జాదారుల నుండి విముక్తి కలిగించాలి
-సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచనతో కల్లూరులో అన్ని హంగులతో కొత్త ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ కార్యాలయం రూపుదిద్దుకోనుంది. కల్లూరు సబ్ కలెక్టరేట్ వేదికగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట కొలువుదీరనున్నాయి. అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రజలకు సమగ్ర సేవలు, సమర్ధవంతమైన పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ఈ సబ్ కలెక్టరేట్ ను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ గా కల్లూరు సబ్ కలెక్టరేట్ నిలవనుంది. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల్లూరు సబ్ కలెక్టర్ ను ఇంటిగ్రేటెడ్ సబ్ డివిజనల్ కలెక్టరేట్ గా ప్రతిపాదన తయారు చేయాలని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంత్రి తుమ్మలకు సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రతిపాదనలు అందించారు. ఈ విషయమై మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి తో త్వరలో భేటీ అయ్యి, ఈ నూతన ప్రాజెక్టుకు సీఎం ఆమోదం కోరనున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సబ్ కలెక్టర్ కు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూములు, ఎన్ఎస్పీపీ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆక్రమణలో ఉన్న చెరువులకు విముక్తి, భూ ఆక్రమణల తొలగింపు, చెరువుల సుందరీకరణకు ఆదేశించారు.

**10ఎకరాల్లో రూ.49 కోట్ల వ్యయంతో ప్రాజెక్ట్...**

కల్లూరు మండలంలో పది ఎకరాల భూమిలో రూ.49 కోట్ల అంచనా వ్యయంతో ఈ సబ్ కలెక్టరేట్ సముదాయం నిర్మించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇందులో సబ్ కలెక్టరేట్ ప్రధాన భవనం, విభాగాల కార్యాలయాలు, సమావేశ మందిరాలు, రికార్డు గదులు, పార్కింగ్ స్థలాలు, హరిత వాతావరణం వంటి అన్ని ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నారు.

**క్యాంప్ఆఫీస్-కమ్-రెసిడెన్స్కు రూ.2.50 కోట్లు....**

సబ్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్-కమ్-రెసిడెన్స్ నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేశారు. ఈ ప్రాజెక్టు వివరాలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమర్పించారు. ఈ ప్రతిపాదన ఆమోదం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈ ప్రతిపదనలు మంత్రిగారు సమర్పించనున్నారు.
ప్రజలకు పరిపాలన చేరువే లక్ష్యం...."ప్రజలకు ఒక్కచోటే అన్ని ప్రభుత్వ శాఖల సేవలు పొందగలిగేలా పరిపాలన చేరువ కావాలి" అనే ఉద్దేశంతోనే ఈ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదాయ, వ్యవసాయం, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, మహిళా సంక్షేమం, విద్య తదితర శాఖల డివిజన్ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో పనిచేయనున్నాయి.

**చెరువులకు పూర్వవైభవం ఐదు మండలాల్లో అభివృద్ధి....**

సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల్లో ఉన్న చెరువుల పునరుద్ధరణకు మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించారు. ఈ చెరువులను మోడల్ చెరువులుగా తీర్చిదిద్దాలని, వాటి అభివృద్ధికి



సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువుల పరిరక్షణ బాధ్యతను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

**వేశ్యకాంతుల చెరువుకు సర్వే ఆదేశం...**

సత్తుపల్లి మండలంలోని వేశ్యకాంతుల చెరువుపై సర్వే చేపట్టి, చెరువును పరిరక్షించాలని మంత్రి తుమ్మల సూచించారు. చెరువు భూములకు కబ్జాల నుంచి విముక్తి కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వేంసూరు మండలం కుంచపర్తి గ్రామంలో గ్రామ రాశి భూములపై సర్వే చేపట్టి, వాటిని కబ్జాదారుల నుండి రక్షించాలని ఆదేశించారు.

**ప్రభుత్వ భూముల రక్షణకు స్పష్టమైన ఆదేశాలు...**

"ప్రభుత్వ, ఎన్ఎస్పీ భూములను కబ్జాల నుంచి కాపాడాలి. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న భూములకు చట్టపరంగా విముక్తి కల్పించాలి . భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలి" అని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**రేవంత్తో భేటీకి సిద్ధమైన మంత్రి తుమ్మల...**

కల్లూరు మోడల్ సబ్ కలెక్టరేట్ నిర్మాణం, చెరువుల అభివృద్ధి ప్రణాళికలు, భూ పరిరక్షణ చర్యలపై మంత్రి తుమ్మల త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, సమగ్ర నివేదిక సమర్పించనున్నారు.

**పరిపాలనా వ్యవస్థలో కొత్త దిశ....**

కల్లూరులో ప్రతిపాదిత మోడల్ సబ్ కలెక్టరేట్ నిర్మాణం అమల్లోకి వస్తే, ఇది రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచించే నమూనాగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.
ప్రజలకు సమగ్ర సేవలందించే ఈ సముదాయం భవిష్యత్తులో ఇతర జిల్లాలకు ప్రేరణగా మారనుంది.

# ఆయిల్ ఫెడ్ పరిశ్రమ, నర్సరీలో రైతులకు అనుమతి లేకుండా ప్రవేశం లేదు

## అంటూ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

### -తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతులు సర్క్యులర్ పత్రులు దగ్ధం

**వైరా సూర్య ఆర్సిః**
వైరా:- ఆయిల్ ఫామ్ సంస్థ రైతులకు ముందస్తు అనుమతి లేకుండా ఫామ్ ఆయిల్ పరిశ్రమ లోకి, నర్సరీ లో కి ప్రవేశం లేదు అంటూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైరా లో ఆయిల్ పామ్ రైతులు సర్క్యులర్ పత్రులు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఆయిల్ పామ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ ఆయిల్ ఫెడ్ సంస్థ జారీ చేసిన అప్రజాస్వామిక ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, ఆయిల్ ఫెడ్ సంస్థ లో ఇటీవల కాలంలో వెలుగులోకి వచ్చిన అవినీతి, అక్రమాలు తో మరిన్ని విషయాలు బయటకు వస్తాయి అనే భయం తో నే చీకటి ఉత్తర్వులు ఆయిల్ ఫెడ్ సంస్థ జారీ చేసింది అని అన్నారు.ఆయిల్ ఫెడ్ సంస్థ ద్వారా రైతులకు సరఫరా చేసిన మొక్కల్లో పన్నెండు వేల ఆఫ్ టైప్



మొక్కలు వచ్చి కోట్ల రూపాయలు రైతులకు నష్టం జరిగింది అని అన్నారు, రైతులు ఆయిల్ ఫెడ్ సంస్థ కి, ప్రభుత్వం కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ రైతులు సంక్రాంతి నర్సయ్య, పాసంగులపాటి చలపతిరావు, వడ్లమూడి మధు ,బానోత్ నద్యా, వాసు, చిత్తారు వీరభద్రం, తోట నాగేశ్వరరావు , వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఈత అనేది సకల ఆరోగ్య ప్రదాయిని

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఈత సంగం ఆధ్వర్యంలో ఆదివారం తెల్దారుపల్లి నుండి దానవాయి గూడెం వరకు భారీ ఈత ర్యాలీ నిర్వహించడం జరిగింది.12కిలోమీటర్లు దూరం జరిగిన ఈత ర్యాలీ లో 3సంవత్సరాల చిన్నారుల నుండి 70సంవత్సరాల వయసు గల వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ప్రతి రోజు ఈత కొట్టడం వల్ల మంచి శరీర సౌష్టవం తో పాటు అనారోగ్య సమస్య లకు దూరంగా ఉండొచ్చు అని ఈత మిత్రులు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం తెల్దారుపల్లి నుండి ప్రారంభమై గొల్లగూడెం, ముత్త గూడెం, పల్లెగూడెం మీదుగా దానవాయిగూడెం వరకు 12కిలోమీటర్లు ఈత కొడు తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు.ఈత సంఘం అధ్యక్షులు చాగంటి వెంక టేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని అన్నారు . 200మంది ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ ఈత కార్యక్రమం లో లెఫ్ట్ కానల్ స్విమ్మింగ్ అసోసియేషన్ చాగంటి వెంకటేశ్వరావు, సంఘం సభ్యులు గోపాలపురం వెంకటాచారి, బండి వెంకటేశ్వరావు, మండేపూడి వెంకటేశ్వరావు,అనుమోలు రామిరెడ్డి, కొమ్ము విజయ్ చందర్,బోజెడ్ల ప్రభాకర్ రావు,టేకుమట్ల హుస్సేన్, ప్రింట్ ప్రసాద్, సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి పరిశీలకున్ని కలిసిన తుమ్మల

**సూర్య ప్రతినిధి ఖమ్మం**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల ఆదివారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేంద్రన్ ని కలిసి శాలువాతో సత్కరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




# LOST OF PASSPORT

## ప్రకటన

నేను అనగా బాదం పవన్ కుమార్ (BADAM PAWAN KUMAR) తండ్రి : బాదం బాలస్వామి (BADAM BALASWAMI ) Present: R/o H. No: 12-330/5/2/A/1 లడక బజార్, అయ్యప్ప స్వామి టెంపుల్ ఎదురుగా, మధిర ఖమ్మం జిల్లా తెలంగాణ, 507203. నా యొక్క ఇండియన్ పాస్పోర్ట్ No F 4270187. నేను మధిరలో మా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ కాపీల కోసం బైక్ పై వెలుచుండగా మార్గమధ్యంలో బ్యాగు జారిపోయి అందులో ఉన్న నా పాస్పోర్ట్ మిస్ అయినది ఎవరికైనా దొరికినట్లయితే NO 9989652134 నెంబర్ లో సంప్రదించగలరు

ఇట్లు
**బాదం పవన్ కుమార్**
S/o బాదం బాలస్వామి,R/o మధిర

# టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా డా. కూరపాటి ప్రదీప్

**-కార్యదర్శి గా వీరేష్ గౌడ్**

**- ప్రకటించిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరం గురువ రెడ్డి..**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య రంగంలో తన విశేష సేవలతో ప్రముఖ వైద్యులుగా గుర్తింపు పొందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, న్యాయవాది, సమాజ సేవకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటికి మరో ప్రతిష్టాత్మక ఘనత దక్కింది. డాక్టర్ ప్రదీప్ కుమార్ ను తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురవరెడ్డి ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఖమ్మం విచ్చేసి డాక్టర్ ప్రదీప్ ను వీరేశ్ గౌడ్ ను సత్కరించి అభినందించారు. హెచ్ సి ఎ లో జరిగిన అవినీతి, అక్రమాల గురించి డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించడానికి టిసిఎ ఎల్లప్పుడూ ముందుంటుందని గత 30 సంవత్సరాలుగా హెచ్ సి ఎ లో జరిగిన అవినీతిని ఖండించారు. ఇక నుంచి టి సి ఎ గ్రామీణ స్థాయి నుంచి క్రికెటర్లను ప్రోత్సహిస్తుందని పారదర్శకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర సభ్యులందరికీ విజయ్ చందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు .వీరేష్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఖమ్మం జిల్లా టి సి ఎ ఖమ్మం క్రికెటర్ల సెలక్షన్ జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ ప్రదీప్ గారికి ఖమ్మం లోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.







## ప్రతి ఇంటా దీపావళి...సంతోషంగా జరుపుకోవాలి

**-ప్రతి ఒక్కరూ టపాసులు కాల్చటంలో జాగ్రత్తలు తీసుకోవాలి**

**-108 ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ శివకుమార్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



దీపావళి పండుగ ప్రతి ఇంటా సంతోషంగా జరుపుకోవాలని 108 సర్వీస్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి.శివకుమార్ సూచించారు.నేలకొండపల్లి లో ఆదివారం 108 వాహనం ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు....ప్రతీ ఏడాది దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో చాలా మంది ఆ జాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు.దీని వలన ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు కాల్చే సమయంలో పెద్దలు తప్పకుండా దగ్గర ఉండి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు. వదులుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని సూచించారు. కళ్లజోడు,మాస్క్ పెటుకోవాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రతి ఆట ప్రమాదాల బారిన పడే సంఖ్య పెరుగుతుందన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

**- బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**-యువ మోర్చా మండల అధ్యక్షుడు గా తంగెళ్ల సతీష్ నియామకం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఆదివారం జరిగిన సమావేశం నిర్వహించారు. పైనంపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల సతీష్ ను మండల యువ మోర్చా అధ్యక్షుడు గా నియమించారు.ఈ మేరకు ఆయన నియామకపు పత్రం ను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ బలోపేతం లో యువ మోర్చా కీలకంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ,పురాణం నాగేశ్వరరావు,పిట్టల సూరిబాబు,కందరబోయిన గోపి,కృష్ణారావు,దేశబోయిన వేణుబాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.బీజెపి నాయకులపై భౌతిక దాడులకు దిగిన కాంగ్రెస్ నాయకులు.

## గిరిజన కార్మికుల జీతాలు తగ్గించడం సరికాదు

**-గిరిజన కార్మికుల నోటికాడ కూడు లాక్కుంటారా?**

**-మంత్రిని కలవనీయకుండా గిరిజన వర్కర్లను అరెస్టు చేయడం దారుణం**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ముగ్గురు మంత్రుల నుండి గిరిజన కార్మికుల జీతాలు తగ్గించడం పట్ల 38 రోజులుగా సమ్మె చేస్తున్న గిరిజన హాస్టల్ డైలీ వేజ్ , ఔట్సోర్సింగ్ వర్కర్లు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కను కలిసి తమ గోడు వెళ్లబోసుకునేందుకు ఖమ్మం చేరుకున్న వందలాది మంది గిరిజన హాస్టల్ వర్కర్లను పోలీసులు దౌర్జన్యపూరితంగా అరెస్టు చేశారు. ఖమ్మం ఎన్ఎస్పీ క్యాంపు నుంచి మంత్రుల క్యాంపు కార్యాలయాల వరకు ప్రదర్శనంగా వెళ్లేందుకు ప్రయత్నించిన హాస్టల్ వర్కర్లను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జేవీసీ రాష్ట్ర నాయకులు కె.బ్రహ్మచారి మాట్లాడుతూ జీతాలు తగ్గించి గిరిజన కార్మికుల నోటి కాడ బువ్వను ప్రభుత్వం గుంజుకుంటుందని విమర్శించారు 38 రోజులుగా సమ్మె చేస్తుంటే 20 సార్లు పైగా ఆర్థిక మంత్రికి వినతి పత్రాలు ఇచ్చిన మంత్రి స్పందించకపోవడం బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు దళిత వర్గానికి చెందిన మంత్రి అయ్యుండి గిరిజన కార్మికులను అరెస్టులు చేయించడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాష్ట్రమంతా పాత పద్ధతులు జీతాలు చెల్లించి ఆర్థిక మంత్రి సహాయ ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జీతాలు తగ్గించడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.తగ్గించిన జీతాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు డైలీ వేసే వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని అప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం 15,600 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఉట్నూరు ఏటునాగారం ఐటీడీఏ పరిధిలో 15,600 జీతం అవుట్సోర్సింగ్ వర్కర్లకు చెల్లిస్తుంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం9200/- ఇచ్చి నోటికాడ బువ్వ గుంజుకోవటం అన్యాయం కాదా అని ప్రశ్నించారు.రోజుకి 16గంటలు పనిచేస్తున్న కార్మికుల పట్ల వివక్షత ప్రదర్శించటం అన్యాయం కాదా అని ప్రశ్నించారు.అరెస్టులు చేయటం ద్వారా సమ్మెను ఆపలేరని తెలిపారు.సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెకు కనసాగుతుందని అన్నారు 300మంది వర్కర్లను అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు.ఈకార్యక్రమంలసి.ఐ.టి.యు.ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపేందర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ నాయకులు నాగేశ్వరావు,అనంతరాములు , లక్ష్మణ్ ,మోహన్, కౌసల్య,నర్సింహావు, లక్ష్మి, శ్రీను, హీరాలాల్,ముత్తయ్య,మంగమ్మ, తిరుపతమ్మ,వందలాది మంది వర్కర్లు పాల్గొన్నారు

## తిరుమలాయపాలెం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చీకటిపై 'వెలుగు'.. చెడుపై 'మంచి'.. అజ్ఞానంపై 'జ్ఞానం'.. దుష్ట శక్తులపై 'దైవశక్తి'.. సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనంద కాంతులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం సందర్భంగా తిరుమలాయపాలెం మండల ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, దివ్వెల వెలుగులలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో విరాజిల్లాలని అభిలషించారు. దీపాల పండుగ అంధకారంపై వెలుగుని చెడుపై మేలు గెలిచిన సంకేతమని. ఈ పర్వదినం ప్రతి ఇంటా ఆనందం సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ఆనంద ఉత్సవాలతో ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పేదలు నిరుపేదలు స్త్రీలు పిల్లలు అందరికీ వెలుగులు పంచే దీపావళి పర్వదినం. సామాజిక,సమానత్వానికి, ప్రతిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వయంగా కలిసి దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు.